
# చందమామ




పిల్లల కోసం జానపద గీతం

బొమ్మలు వేసింది చార్వక్ దిప్తా

కథ ప్రచురించిన 300m థింక్ బుక్ నుంచి




చందమామా, భలే గుండ్రంగా, బొద్దుగా ఉన్నావోయ్! అలా ఎలా, నాకూ చెప్పవోయ్!




చందమామా, బొద్దుగా, నిండుగా ఉన్నావోయ్!

కానీ ఒకోసారి చిక్కి సగం అయిపోతావోయ్.



రాత్రి పూట కనిపిస్తావోయ్!

నీ నేస్తాలైన నక్షత్రాలను తోడు తెస్తావోయ్.



చందమామా, గుండ్రంగా ప్రకాశంగా ఉన్నావోయ్!

పగటిపూట జాడ లేకుండా మాయమైపోతావోయ్!



చందమామ మనకు చాలా దూరంగా ఉంది.
చంద్రుడి మీదకు నడుచుకుంటూ
వెళ్ళడం మొదలుపెడితే,
మీరు ఆగకుండా,రోజుకి 20 కిలోమీటర్ల
చొప్పున నడిస్తే,
చంద్రుడి మీదకు వెళ్ళేసరికి మీకు,
మీ అమ్మమ్మ అంత వయస్సు
వచ్చేస్తుంది!

అందుకే మనుషులు చందమామ
రహస్యాలు కనిపెట్టడానికి, రాకెట్ లో
చందమామ మీదకు వెళ్తున్నారు.


నిజంగానే చాలా కష్టపడి చదువుకుంటే, ఏదో
ఒక రోజు, చంద్రుడుకి సంబంధించిన చాలా
కొత్త విషయాలు కనిపెట్టే విద్యార్థి మీరే
అవుతారు.

మీరు ఒక శాస్త్రవేత్త కావచ్చు. లేదా కవి కావచ్చు. లేదా చిత్రకారుడు కావచ్చు.

మీరు ఏం కోరుకుంటే అది కావచ్చు. కానీ ఎప్పుడైనా మీరు ఆకాశంలోని చందమామను చూసి, “చందమామా, నువ్వంటే నాకు ఇష్టమోయ్!” అని చెప్పచ్చు.

మీ కోసం, నా కోసం చందమామ ఎప్పుడూ అక్కడ ఉంటుందంటే ఎంత ఆనందంగా ఉందో కదూ?





# చదివే ముందు

## ఆలోచించండి

మీరు ప్రతి రోజూ సూర్యుడిని, చంద్రమామను చూస్తుంటారా?

అడగండి! చర్చించండి!

# పని మొదలుపెట్టండి!

మనకంటే ముందు జీవించినవాళ్ళు ఇచ్చిన బహుమతి ఈ భూమి. వాళ్ళు భూమిని జాగ్రత్తగా చూసుకున్నారు కనుక, మనం భూమి ఇచ్చే బహుమతుల్ని ఆస్వాదిస్తున్నాం.

ఇప్పుడు మీ వంతు, మీరు కూడా ప్రకృతిని ప్రేమిస్తున్నట్టు తెలియజెప్పాలి! మనం భూమి గురించి జాగ్రత్తలు తీసుకోవాలి. మనం  ఏం చేయగలం?



## అడగండి! చర్చించండి!

అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారతీయ మహిళ కల్పనా చావ్లా. చిన్నప్పుడు ఆమె విమానం బొమ్మలు గీయడానికి ఇష్టపడేవారు.

ఏదో ఒక రోజు మీరూ అంతరిక్షంలోకి లేదా చందమామ మీదకు వెళ్ళాలని కోరుకుంటున్నారా?

## తమాషా చెబుతోంది

మీరు మీ స్కూల్ లో మొక్కలు నాటవచ్చా అని మీ టీచర్ లేదా ప్రిన్సిపల్ ను అడగండి.
ఒక్కసారి అనుమతిస్తే, ఆ చిన్న మొక్కలు పెద్ద చెట్లుగా ఎదిగే వరకు జాగ్రత్తగా చూసుకోవాలి.
మీరు, మీ స్నేహితులు కలిసి ఏం చేశారో మాకు తెలియజేయండి.
మీ ఈమెయిల్ ను tamasha!@katha.org. కి పంపించండి లేదా ఉత్తరం అయితే ఈ క్రింది చిరునామకు పంపించండి. తమాషా,  c/0 కథ, ఏ3, సర్వోదయ ఎన్ క్లేవ్, న్యూ ఢిల్లీ 110017.
మీ పక్కా మిత్రుడు



గీత ధర్మరాజన్ కి చిన్న పిల్లల కోసం కథలు రాయడం అంటే చాలా ఇష్టం. చిన్న పిల్లల మ్యాగ్జైన్ టార్గెట్ ఎడిటర్లలో ఆమె ఒకరు. పెన్సిల్వేనియా గెజిట్, మ్యాగ్జైన్ ఆఫ్ ది యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా లకు కూడా ఆమె ఎడిటరే. సాహిత్యం, విద్య రంగాల్లో ఆమె చేసిన కృషికి 2012లో ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ అవార్డు దక్కింది.

చార్బక్ దీప్తా ఆక్స్ ఫర్డ్ పూర్వ విద్యార్థి, అవార్డులు గెల్చుకున్న చిత్రకారుడు, మంచి ఆహారప్రియులు. చాలా ఎక్కువగా ప్రయాణాలు చేస్తుంటారు.

KATHA

"కథ అనేది లాభాపేక్ష లేని అంతర్జాతీయ సంస్థ (www.katha.org). ఓనమాలు నుంచి పుస్తకపఠనం వరకు అన్నీ నేర్పించడానికి 1988 నుంచి నిరంతరాయంగా పనిచేస్తోంది. మా 30 ఏళ్ల అనుభవంలో పేదరికంలో ఉన్న పిల్లలకు విద్యను అందించాం, వారి కోసం పుస్తకాల్ని ప్రచురించాం."

''భారత కీర్తి కిరీటంలో ఒక విద్యారత్నం.'' – నయోయూకీ షినోహరా, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, ఐఎంఎఫ్"

''ప్రపంచవ్యాప్తంగా కష్టాలతో కొట్టుమిట్టాడుతున్న పట్టణాల్లో సృజనాత్మక ప్రాజెక్టులు చేపట్టాలనుకునే వాళ్లకు కథ ఒక ప్రామాణికమైన ఉదాహరణ." -చార్లెస్ లాండ్రీ, ది ఆర్ట్ ఆఫ్ సిటీ మేకింగ్

''పిల్లల విషయంలో నిజంగానే మంచి దృక్పథంతో కథ పనిచేస్తోంది. అందుకే అది... పిల్లల కోసం అందమైన బొమ్మల పుస్తకాలు తయారు చేస్తోంది." – టైమ్ ఔట్

పిల్లలే సమాజంలో మార్పు తీసుకొస్తారు, అది స్థిరమైంది, నిజమైంది, పిల్లలు తమ పుస్తకాల్లో ఉన్నది ఉన్నట్టు చేస్తారు అన్న ఆలోచనే కథ పనిచేసే తీరును నడిపిస్తోంది" – పేపర్ టైగర్స్

ఈ జానపద గేయాన్ని పిల్లల కోసం ఆంగ్లం లోకి అనువదించినవారు గీత ధర్మరాజన్ మరియు కథ బృందం

ఈ ఎడిషన్ మొదటగా 2021లో ప్రచురించబడింది.
కాపీరైట్ కథ © 2021
ఇంగ్లీష్ అనువాదం కాపీ రైట్ © గీత ధర్మరాజన్
చిత్రాల కాపీ రైట్ © కథ
"ఎ3, సర్వోదయ ఎన్ క్లేవ్, శ్రీ అరబిందో మార్గ్, న్యూ ఢిల్లీ 110017"
ఫోన్: 91-11 4141 6600 . 4141 6610
ఈమెయిల్: editors@katha.org, వెబ్ సైట్: www.katha.org
ISBN 978-93-82454-65-6

మా లక్ష్యం: ప్రతి చిన్నారి బాగా చదువుకోవాలి, అది సరదాగా సాగాలి!

లాభాపేక్ష లేని సంస్థగా 1988లో కథ ప్రారంభమైంది. ఇది ఓనమాలు నుంచి పుస్తకపఠనం వరకు అన్ని నేర్పించడానికి నిరంతరాయంగా పనిచేస్తోంది. పుస్తకాలు చదివేటప్పుడు చిన్నారులు, పెద్దవాళ్ళు పొందే ఆనందాన్ని మరింత పెంచేందుకే అంకితమైంది. పేదరికంలో ఉన్న 1,00,000పైగా చిన్నారులతో కలసి పనిచేస్తోంది. నాణ్యమైన పుస్తకాలను అందిస్తూ, మధ్యమధ్యలో సూచనలు చేస్తూ వాళ్ళు చదవే స్థాయి మంచి ప్రమాణాలు అందుకునేలా చేస్తున్నారు.

సర్వ హక్కులు మావే. ప్రచురణకర్తల రాతపూర్వక అనుమతి లేకుండా ఈ పుస్తకంలో ఏ భాగాన్ని తిరిగి ప్రచురించకూడదు లేదా ఏ రూపంలోనైనా ఉపయోగంచకూడదు.

ఈ పుస్తకాల అమ్మకం ద్వారా వచ్చే మొత్తంలో 10 శాతం పేద పిల్లల చదువు కోసం కేటాయించి, వాళ్ళ జీవితాలను తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాం.





"'ఐ లవ్ రీడింగ్' లైబ్రెరీ ఒక అరుదైన పుస్తకాల సమూహం. కొత్తవాళ్ళు కూడా సరళంగా చదువుకునేలా ఉంటాయి. పిల్లలు అర్థం చేసుకునే స్థాయికి తగినట్టుగా నాణ్యమైన కథలు, పద్యాలు, ఆకర్షణీయమైన డిజైన్లతో వీటిని రూపొందిస్తున్నారు . ఇది భారతదేశపు మరియు ప్రపంచవ్యాప్తంగాను ఉన్న అత్యుత్తమ సాహిత్యం, చిత్రకళానైపుణ్యాల సంగమం. గీత ధర్మరాజన్ రూపొందించిన కథల ద్వారా బోధించే పద్ధతి ఈ పుస్తకాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఇది అరుదైన బోధనా పద్ధతి, ఇందులో అప్పుడే చదవడం ప్రారంభించిన చిన్నారులు దానిని అస్వాదించటం పాటు, వాళ్ళను పెద్ద ఆలోచనలతో కూడిన ఆసక్తికరమైన ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. TA-DAA!
('థింక్, ఆస్క్, డిస్కస్, యాక్ట్, ఎచీవ్' - ఆలోచించు, అడుగు, చర్చించు, ఆచరించు, సాధించు) "

"కథాస్ హోలిస్టిక్ ఎర్లీ లెర్నింగ్ (KHEL!) ల్యాబ్ లో ప్రభుత్వ, లాభాపేక్ష లేని మరియు ప్రైవేట్ స్కూల్ టీచర్ల కోసం వర్క్ షాప్ లు నిర్వహిస్తున్నారు. ఇవి ఎఫ్ టూ ఎఫ్(ఫేస్ టూ ఫేస్) వర్క్ షాప్ లు. ఆన్ లైన్ లో నిర్వహింపబడే ఈ సెషన్లు పూర్తి చేసిన టీచర్లు, స్కూల్ అడ్మినిస్ట్రేటర్లు, వాలంటీర్లకు "రీడింగ్ టీచర్స్ సర్టిఫికేట్" ఇస్తారు.
మరిన్ని వివరాల కోసం సంప్రదించండి: 300m@katha.org"

ఇవన్నీ ఐఎల్ఆర్ పుస్తకాలు

సరదాగా, అర్థవంతంగా చదవండి







































**FOR OUR BOOKS**

**www.books.katha.org**

**"భారతదేశపు భిన్నసంస్కృతుల్లో ఏకత్వానికి ఈ కథల ద్వారా గుర్తింపు."**

**- ది పయనీర్**

బాలల కోసం
కథ పుస్తకం
ISBN 978-93-88284-81-3
9 789388 284813
www.katha.org
₹ xxx

ఆనందించండి